# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

https://trinetnews.com/

తాజా తెలుగు వార్తలు

ప్రతి 3 గంటలకు

98497 67747 | 9494184136

10 AM TO 1 PM

సంపుటి: 01 | సంచిక:27 | పేజీలు :02 | వేల:2/రూ | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | శుక్రవారం, సెప్టెంబర్ 12,2026




## యూట్యూబర్ రమానందనపై మరో కేసు

చీటింగ్ కేసులో యూట్యూబర్ రమానందనకు నోటీసులు

లండన్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని రూ.10.50 లక్షలు వసూలు

ప్రకాశం జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

ఈ నెల 17న విచారణకు

హాజరు కావాలని ఆదేశం

గతంలోనూ నందనపై

పలు మోసం కేసులు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు12

లండన్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మోసం చేసిన కేసులో ప్రముఖ యూట్యూబర్ రమానందనకు ప్రకాశం జిల్లా పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 17న విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. తన యూట్యూబ్ ఛానల్ 'నందూస్ వరల్డ్' ద్వారా నందన తెలుగు ప్రజలకు సుపరిచితురాలు.



## ఖైరతాబాద్ వినాయకుడు..

**నేటి నుంచి 24వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు**

- భక్తుల దర్శనానికి

సిద్ధమవుతున్న ఖైరతాబాద్ వినాయకుడు

- భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ ఆంక్షలు

- ఉత్సవాలు పూర్తయ్యేంత వరకు

భక్తులు సహకరించాలని కోరిన పోలీసులు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు12

హైదరాబాద్‌లో అత్యంత ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ బడా గణేశ్ విగ్రహ ప్రతిష్ఠాపన, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాయింట్ కమిషనర్ (ట్రాఫిక్) జోయల్ డేవిస్ కీలక ఆంక్షలు ప్రకటించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 12వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు.

మిగతా 2 లో

## బర్తరఫ్ తర్వాత కీలక పరిణామం..

### కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు

మంత్రి పదవి కోల్పోయిన కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు

వెంటనే రావాలంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దల నుంచి సందేశం

కేబినెట్ స్థాయి పదవి ఇచ్చే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం

సురేఖతో నేరుగా మాట్లాడిన తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు12

మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన కొండా సురేఖ వ్యవహారంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆమెకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఢిల్లీకి రావాల్సిందిగా పిలుపు అందింది. వెంటనే బయలుదేరి రావాలని పార్టీ పెద్దల నుంచి ఆమెకు సందేశం అందినట్లు తెలుస్తోంది. మంత్రివర్గం నుంచి తొలగించిన మరుసటి రోజే హైకమాండ్ రంగంలోకి దిగడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది.





### మిల్లా మ్యాగీ ఆరోపణలతో గతంలో

## రాజకీయ దుమారం

- బీఆర్ఎస్ నేతలపై కేసులు.. మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?: కేటీఆర్
- బీఆర్ఎస్ నేతలపై కేసులపై కేటీఆర్ స్పందన
- కేసులను కోర్టుల్లో ఎదుర్కొంటామని వెల్లడి
- మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలపై డీజీపీకి ప్రశ్న
- తెలంగాణ పోలీసులు నిందితులను కాపాడుతున్నారా? అని నిలదీత

02

అసెంబ్లీ ప్రాంగణంలో ఇటీవల జరిగిన గందరగోళం నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటామని చెప్పారు. అయితే హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై ఏం చర్యలు తీసుకున్నారని రాష్ట్ర డీజీపీని ప్రశ్నించారు.

## కేరళంలోని త్రిప్రయార్ శ్రీరామస్వామిని దర్శించుకున్న పవన్ కల్యాణ్




- ▶▶ త్రిప్రయార్ ఆలయంలో దీపారాధన సేవలో పాల్గొన్న పవన్
- ▶▶ మీనుట్టు, వేది వజిపాడు కార్యక్రమాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం
- ▶▶ సంధ్యాకాల అర్చనలను నిర్వహించిన పవన్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు12

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేరళంలోని అత్యంత పురాతన, సుప్రసిద్ధ శ్రీరామ క్షేత్రమైన త్రిప్రయార్ శ్రీ రామస్వామి వారిని దర్శించుకున్నారు. ప్రస్తుతం ఆయుర్వేద చికిత్స నిమిత్తం కేరళంలో ఉన్న ఆయన... ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎంతో విశిష్టమైనదిగా భావించే 'దీపారాధన' సేవలో పవన్ పాల్గొన్నారు. ఒక్కరోజు దీపారాధన సేవకు విరాళం అందించారు. ఆలయ ప్రధాన ద్వారం ఎదురుగా ఉన్న శ్రీకృష్ణ మందిరంలోని ప్రధాన దీపాలను వెలిగించారు.

02



### విశాఖలో కాలిబూడిదైన ఆర్టీసీ బస్సు..

## తప్పిన పెను ప్రమాదం

విశాఖ వాల్తేరు డిపో సమీపంలో ఘటన

నెల్లూరు నుంచి వచ్చిన బస్సులో అకస్మాత్తుగా మంటలు

ఇంజిన్‌లో మొదలై నిమిషాల్లోనే వ్యాపించిన అగ్నికీలలు

ప్రయాణికులు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు12

విశాఖపట్నంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నగరంలోని వాల్తేరు డిపో సమీపంలో నిలిపి ఉంచిన ఏపీఎస్ఆర్టీసీ బస్సు మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. శనివారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకోగా, ఆ సమయంలో బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం రాత్రి నెల్లూరు నుంచి ప్రయాణికులతో వచ్చిన ఈ బస్సును వాల్తేరు డిపో వద్ద నిలిపి ఉంచారు. అయితే, శనివారం తెల్లవారుజామున బస్సు ఇంజిన్ భాగం నుంచి అకస్మాత్తుగా పొగలు వెలువడ్డాయి.

## 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నాం..

### కానీ ఏ 100 రోజుల్లో చెప్పామా?

### : మాక్ అసెంబ్లీలో సీఎం తలసాని వ్యాఖ్యలు




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు12

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ మాక్ అసెంబ్లీలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్ర పోషించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు శాసన సభ స్పీకర్‌గా వ్యవహరించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ సభ్యులు సభలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం పాత్ర పోషించిన తలసాని శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, హామీల అమలుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎన్నికల సమయంలో 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పామని, అయితే ఏ 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పలేదంటూ తలసాని వ్యాఖ్యానించారు. "మేము 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని అన్నాం.. కానీ ఏ 100 రోజుల్లో అని చెప్పామా? ఐదేళ్లు కాదు.. 25 ఏళ్లు మేమే ఉంటాం. ఎప్పుడో ఒకప్పుడు హామీలు అమలు చేస్తాం" అంటూ మాక్ అసెంబ్లీలో తలసాని వ్యంగ్యంగా మాట్లాడారు. సభలో సభ్యులు సబ్జెక్ట్ తప్ప ఏమైనా మాట్లాడుకోవాలని సూచించారు. "నాకు చాలా సమస్యలు ఉన్నాయి. ఢిల్లీతో సమస్య, పార్టీలో సమస్య.. ఆఖరికి బీఆర్ఎస్‌తో కూడా ప్రశాంతత లేదు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో ఒకటైన కాళేశ్వరం ప్రాజెక్టును ఇందిరాగాంధీ నిర్మించారని చెప్పడం ద్వారా తలసాని శ్రీనివాస్ సభలో నవ్వులు పూయించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు.

మొదటిపేజీ తరువాయి

## యూట్యూబర్ రమానందనపై మరో కేసు

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా అద్దంకి మండలం పేరాయపాలెంకు చెందిన శ్రీనివాసరావు అనే వ్యక్తి అద్దంకి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన కోడలికి లండన్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి, నందన తమ నుంచి రూ.10.50 లక్షలు వసూలు చేశారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో చాలా మందికి ఉద్యోగాలు ఇప్పించానని చెప్పడంతో విడతల వారీగా ఈ మొత్తాన్ని ఆమెకు బదిలీ చేసినట్లు తెలిపారు. అయితే, ఉద్యోగం ఇప్పించకపోగా, తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో జులై 4న పోలీసులు నందనపై చీటింగ్ కేసు నమోదు చేశారు.నందనపై ఇలాంటి ఆరోపణలు రావడం ఇది మొదటిసారి కాదు. యూకేలో ఉద్యోగాలు, వీసాలు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసినట్లు గతంలో ఎన్టీఆర్ జిల్లాలోనూ ఆమెపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి జారీ అయిన లుక్‌అవుట్ నోటీసుల కారణంగా ఇటీవల హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆమెను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ మోసాలతో తనకు సంబంధం లేదని, తన భర్తే ఇలాంటి వ్యవహారాలు చూసుకుంటారని విచారణ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా కేసులో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

## ఖైరతాబాద్ వినాయకుడు..

### నేటి నుంచి 24వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు

**ప్రధాన ట్రాఫిక్ మళ్లింపు వివరాలు:**

రాజీవ్‌గాంధీ విగ్రహం జంక్షన్: పీవీ విగ్రహం వైపు నుంచి రాజీవ్‌గాంధీ విగ్రహం మీదుగా మింట్‌కాంపౌండ్ వైపు వెళ్లే వాహనాలను రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నిరంకారి జంక్షన్ వైపు మళ్లిస్తారు.

**రాజ్‌దూత్ లేన్:** రాజ్‌దూత్ లేన్ మీదుగా బడా గణేశ్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను ఇక్బాల్ మినార్ వైపు పంపిస్తారు.

**మింట్ కాంపౌండ్:** మింట్ కాంపౌండ్ మీదుగా ఐమాక్స్ వైపు వెళ్లే వాహనాలను మింట్ కాంపౌండ్ లైన్ వద్ద సెక్రటేరియట్ ఎక్స్ రోడ్డు వైపు, మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే వాహనాలను నెక్లెస్ రోటరీ వద్ద సెక్రటేరియట్ జంక్షన్ లేదా ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు మళ్లిస్తారు.

**ఖైరతాబాద్ పోస్ట్‌ఆఫీస్ దారి:** ఖైరతాబాద్ పోస్ట్‌ఆఫీస్ లేన్ మీదుగా రైల్వేగేటు వైపు వెళ్లే వాహనాలను పోస్ట్‌ఆఫీసు జంక్షన్ వద్ద పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్ జంక్షన్ వైపు పంపిస్తారు.

**భక్తుల వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలాలు:**

నెక్లెస్ రోటరీ, ఎన్టీఆర్ గార్డెన్ వైపు నుంచి వచ్చే భక్తుల వాహనాలను రేస్ కోర్సు రోడ్, ఎన్టీఆర్ ఘాట్, ఐమ్యాక్స్ థియేటర్ పక్కన ఉన్న హెచ్‌ఎండీఏ పార్కింగ్ స్థలంతో పాటు ఐమ్యాక్స్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పార్క్ చేయాల్సి ఉంటుంది. అలాగే ఖైరతాబాద్ జంక్షన్ వైపు నుంచి వచ్చే వాహనాలను విశ్వేశ్వరయ్య భవన్ ప్రాంగణంలో పార్కింగ్ చేయాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. గణేశ్ నిమజ్జన ఉత్సవాలు పూర్తయ్యే వరకు వాహనదారులు, భక్తులు ఈ ఆంక్షలకు సహకరించాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

## బర్తరఫ్ తర్వాత కీలక పరిణామం..

### కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు

నిన్న తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, కొండా సురేఖతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించాలని, అధిష్ఠానం అండగా ఉంటుందని ఆమెకు హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సంభాషణ జరిగిన కొద్ది గంటల్లోనే ఢిల్లీ నుంచి పిలుపు రావడం గమనార్హం.మంత్రి పదవి కోల్పోయి అసంతృప్తితో ఉన్న కొండా సురేఖను బుజ్జగించేందుకే అధిష్ఠానం ఈ చర్యలు చేపట్టినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆమెకు కేబినెట్ స్థాయి పదవిని అప్పగించే యోచనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అధిష్ఠానం పిలుపు మేరకు కొండా సురేఖ ఢిల్లీ పర్యటన తర్వాత ఈ వ్యవహారంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

మొదటిపేజీ తరువాయి

## కేరళంలోని త్రిప్రయార్ శ్రీరామస్వామిని దర్శించుకున్న పవన్ కల్యాణ్

ఆలయ సాంప్రదాయాలను పాటిస్తూ శ్రీరామస్వామి వారి సన్నిధిలో నిర్వహించే ప్రత్యేక ఆధ్యాత్మిక ఆచారాలైన 'మీనుట్టు' (చేపలకు ఆహారం అందించే సేవ), అలాగే 'వేది వజిపాడు' (బాణాసంచా కాల్చే సేవ) కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. శంఖుచక్రాలు, ధనుస్సు, రత్న హారాలతో ప్రకాశిస్తున్న శ్రీరామచంద్రుని దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని సంధ్యాకాల అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామస్వామివారితో పాటు ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీకృష్ణుడికి, అయ్యప్పస్వామికి పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం మాలవిరాట్టుకి కుడివైపున ఉన్న శ్రీ దక్షిణామూర్తికి, నైరుతి మూలన ఉన్న వినాయకుడికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకుల నుంచి తీర్థప్రసాదాలు, వేదాశీర్వచనాలు స్వీకరించారు. అంతకు ముందు పవన్ కు ఆలయ బోర్డు చైర్మన్, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మరోవైపు, ఆలయం సమీపంలోనే పవన్ ఆయుర్వేద చికిత్స చేయించుకుంటున్నారు.

మొదటిపేజీ తరువాయి

### మిల్లా మ్యాగీ ఆరోపణలతో గతంలో

## రాజకీయ దుమారం

"ఈ చెత్త కేసును మేం కోర్టుల్లో ఎదుర్కొంటాం. కానీ హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సమయంలో మిస్ ఇంగ్లాండ్‌తో అభ్యంతరకరంగా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులపై ఆమె చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు ఏమయ్యాయి?" అని కేటీఆర్ ప్రశ్నించారు. నిందితులను తెలంగాణ పోలీసులు ఇంకా కాపాడుతున్నారా? దీనిపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వద్ద సమాధానం ఉందా? అని నిలదీశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.అసెంబ్లీ గేటు ముందు జరిగిన గందరగోళం నేపథ్యంలో ముఖ్యమంత్రి తన పోలీసులతో బీఆర్ఎస్ నేతలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని కేటీఆర్ ఆరోపించారు.2025లో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించింది. ఈ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలంటూ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై ఆరోపించారు. "మేం పోటీలకు వచ్చామో, దేనికి వచ్చామో అర్థం కాలేదు. ఇవేం పోటీలు?" అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు.తనకు ఎదురైన అసౌకర్యంతో మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి మ్యాగీ అర్ధాంతరంగా వైదొలిగి ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయారు. స్వదేశానికి చేరుకున్న తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో రాజకీయ దుమారానికి దారితీశాయి. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. మ్యాగీ ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం సైతం సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామాలపై కేటీఆర్ ప్రశ్నలు సంధించారు.

మొదటిపేజీ తరువాయి

## తప్పిన పెను ప్రమాదం

చూస్తుండగానే నిమిషాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తానికి వేగంగా వ్యాపించాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయినప్పటికీ అప్పటికే బస్సు పూర్తిగా కాలిబూడిదైంది. ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ప్రయాణికులు లేని సమయంలో ఈ ఘటన జరగడంతో పెను ముప్పు తప్పినట్లయిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## మెట్‌పల్లిలో ఫ్రీగా కూల్‌డ్రింక్స్..

### ఒక్కసారిగా ఎగబడిన జనం..

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు12

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. ఉచితంగా కూల్‌డ్రింక్స్ పంచుతున్నారని తెలియడంతో భారీగా జనం పోటెత్తారు. ఫ్రీ కూల్‌డ్రింక్స్ కోసం వందలాది మంది ఒక్కసారిగా ఎగబడటంతో అక్కడ స్వల్పంగా తోపులాట జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మెట్‌పల్లి పట్టణంలోని ప్రధాన కూడలిలో ఉచితంగా కూల్‌డ్రింక్స్ పంపిణీ చేస్తున్న విషయం తెలియడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకున్నారు. మొదట కొద్దిమందితో ప్రారంభమైన పంపిణీ.. కాసేపటికే భారీ జనసందోహంగా మారింది. కూల్‌డ్రింక్స్ తీసుకునేందుకు ఒక్కసారిగా జనం ఎగబడటంతో అక్కడ సందడి నెలకొంది. జనం సంఖ్య పెరగడంతో కూల్‌డ్రింక్స్ కోసం పోటీ ఏర్పడింది. ఈ క్రమంలో కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన దృశ్యాలను అక్కడున్న కొందరు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించడంతో అవి సోషల్ మీడియాలోకి వచ్చాయి.


**అసలు ఎందుకు ఫ్రీగా ఇచ్చారు?**

అయితే మెట్‌పల్లిలో కూల్‌డ్రింక్స్‌ను ఉచితంగా ఎందుకు పంపిణీ చేశారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఏదైనా కూల్‌డ్రింక్స్ కంపెనీ ప్రమోషన్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారా? లేక మరేదైనా ప్రత్యేక కార్యక్రమం సందర్భంగా పంపిణీ చేశారా? అనే విషయం స్పష్టంగా తెలియాల్సి ఉంది.



## క్యూసెక్కులు అంటే మాకు అర్థం కాదు..

### బ్యాంకు చెక్కులు అంటే అర్థమవుతుంది.. మాక్ అసెంబ్లీలో ఇరిగేషన్ మంత్రి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు12

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీలో ఇరిగేషన్ శాఖ మంత్రి పాత్రలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "మాకు బ్యాంకు చెక్కులు అంటే అర్థమవుతుంది.. కానీ క్యూసెక్కులు అంటే మాకు అర్థం కాదు" అంటూ సాగునీటి శాఖ పనితీరుపై సెటైర్ వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని, అందుకే తాము ఆ పని చేయబోమని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు .ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి"సబ్జెక్ట్ నేను ప్రిపేర్ అయి సభకు రాలేదు. సలహాదారుడు ఆదిత్యనాథ్ దాస్ చెప్పినట్లు నేను మాట్లాడుతాను. బ్యాంకు చెక్కులు అంటే అర్థం అవుతుంది.. క్యూసెక్కులు అంటే మాకు అర్థం కాదు" అంటూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. తాను ఆర్మీలో పనిచేసినందున డిసిప్లిన్ గురించి తెలుసునని పేర్కొన్న పల్లా.. ముఖ్యమంత్రి బూతుల ప్రభావం ఎక్కువైందంటూ సెటైర్ వేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పేరు వస్తుందని, కేసీఆర్‌కు పేరు వచ్చే పనులు తాము చేయబోమని పల్లా వ్యాఖ్యానించారు. అలాగే మేడిగడ్డ బ్యారేజీని కూడా తాము బాగు చేయబోమంటూ వ్యంగ్యంగా అన్నారు.వార్తాపత్రిక చందాతమ్మిడిహట్టి ప్రాజెక్టును 2004లోనే నిర్మించాలని అనుకున్నామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. అయితే మహారాష్ట్రలో తమ ప్రభుత్వమే ఉన్నప్పటికీ అనుమతి ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. దశాబ్దం ఆలస్యమైన తమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మిస్తామని పేర్కొన్నారు.వీదీ సమావేశాల్లో సలహాదారుడు ఆదిత్యనాథ్ దాస్ ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెడతానని పల్లా వ్యంగ్యంగా అన్నారు. జఔజ సమావేశాన్ని కాంగ్రెస్ సమావేశంగా భావించానని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చంద్రబాబు కారణమని పల్లా పేర్కొన్నారు. "చంద్రబాబు నాయుడు రుణం మేము తీర్చుకోవద్దా?" అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించారు.కర్ణాటకలో 40 శాతం కమిషన్ తీసుకుంటే.. తెలంగాణలో 30 శాతం కమిషన్ తీసుకుంటున్నామని, అందులో తప్పేముందని పల్లా సెటైర్ వేశారు. కాంగ్రెస్ అంటేనే ఫ్యామిలీలా కూటమి అని వ్యాఖ్యానించారు. చివరగా "మాకు సోనియా గాంధీ సర్టిఫికెట్ ఉంటే చాలు" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## వినాయక చవితి వేళ ఆర్టీసీ 'బాదుడు'..

### 40% పెరిగిన టికెట్ ధరలు!



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు12

పండుగ వేళ సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా బాదుడు మొదలుపెట్టింది. వినాయక చవితి సందర్భంగా టికెట్ ధరలను దాదాపు 40 శాతం పెంచేసిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వినాయక చవితి సందర్భంగా సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రయాణికులు పెద్ద సంఖ్యలో సిద్ధమవుతున్నారు. ఈ సమయంలో బస్సులకు డిమాండ్ పెరగడంతో టికెట్ ధర కూడా పెరిగిందంటూ ఓ ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి హన్మకొండ వెళ్లే ఏసీ బస్సు టికెట్ సాధారణంగా రూ.410 ఉంటుందని, అయితే పండుగ సందర్భంగా అదే ప్రయాణానికి రూ.570 వసూలు చేశారని ఓ ప్రయాణికుడు పేర్కొన్నాడు. అంటే ఒక్క టికెట్‌పై రూ.160 అదనంగా చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు.నగర పర్యటనలను అన్వేషించండి తనకు అందిన టికెట్‌ను చూపిస్తూ సాధారణంగా ఉండే చార్జీతో పోలిస్తే దాదాపు 39 శాతం అదనంగా వసూలు చేశారని ఆయన ఆరోపించారు. ప్రతిసారి ఇలా పండుగ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ చార్జీలను భారీగా పెంచడంపై ప్రజలు మండిపడుతున్నారు.

edited, Printed, Published and Owned by: Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136